

An Accomplished Author With World-Wide Releases Of Two Of His English Novels "The Enemy of the Mankind" and "The Dictator of the Dark"

# సూర్యదేవర రామ్ మోహన రావు

AUTHOR OF HIGHEST NUMBER OF NOVELS IN TELUGU



# చినుకు

తెలుగులో అత్యంత ఎక్కువ సోషల్ నవలలు రాసి రికార్డ్ సృష్టించి
125 వ నవలకు చేరువవుతున్న మీ అభిమాన రచయిత
The Number One Best Selling Author


# సూర్యదేవర రామ్‌మోహనరావు


# చినుకు


మోడల్ పబ్లికేషన్స్

# CHINUKU

(Serialised In Swathi Weekly)

By

**SURYADEVARA RAM MOHANA RAO**
Sri Venkata Anantha Sai Nilayam
Flat No.63, Road No.71
Navanirman Colony, Jubilee Hills
Hyderabad - 500 096
E-mail : suryadevaranovelist@gmail.com
www.suryadevararammohanrao.com
www.suryadevaranovelist.com.

Published by:
**MODEL PUBLICATIONS**

Edition : **2015**

Price :
**₹. 150-00**

Cover Design :
**DURGA RAO**

Printers :
Vijayawada.

# చినుకు

చినుకు

నిర్మలాకాశాన్ని ఛేదించిన రెండు నీటి బిందువులు గాలిలో కలిసి ధరణి పెదవుల్ని సుతారంగా చుంబిస్తున్నాయ్. ధరణి ఆ చినుకుల స్పర్శకి పులకించి వెచ్చటి శ్వాసను వదులుతుంది...

ఆ రెండు నీటి బిందువులు చీలి నాలుగుగా మారాయ్.

నాలుగు ఆరుగా

ఆరు ఎనిమిదిగా, ఎనిమిది...?

చినుకులుగా.

టప్.

టప్...

టప్...

వర్షం కురుస్తుంది హోరున.

*            *            *            *            *

యూనివర్శిటి లేడిస్ హాస్టల్.

ఆ హాస్టల్ అమ్మాయిలతో అందంగా వుంది.

వర్షానికి తడవటం వలన విచ్చుకోబోయే గులాబి మొగ్గలా ముడుచుకొని వుంది.

రెండు పదులు దాటిన పరువాల్ని నిశ్శబ్దంగా తనలో దాచుకోవటం వలన గంభీరంగా వుంది.

ఎక్కడినుంచో వచ్చిన మలయమారుతం నీటి తుంపరలతో కలసి, ఆమె అందమైన పాదాన్ని సుతారంగా తాకింది.

ఆమె అన్విత.

ఇంద్రధనస్సులోని చిన్న ఒంపు.

ఆ ఒంపుపైన తెల్లగా మెరుస్తూ కిందకి జారుతున్న వెండిపట్టీ.

దిగువున ఎర్రగా మెరుస్తున్న కాలి గోళ్లు.

ఆమె తన కుడికాలిని వర్షంలో వుంచింది. పాలరాతి శిల్పానికి బంగారపు పూత పూసినట్లు తెల్లగా మెరుస్తుంది ఆమె దేహం.

ఆమె పాదాన్ని తాకిన చినుకు నేస్తం నీ పాదస్పర్శ సోకిన నా జన్మ ధన్యమైంది. నిన్నంటి పెట్టుకొనే అదృష్టానికి ఈర్ష్య చెందిన గాలి నీ నుంచి దూరం చేస్తుందని చెబుతున్నట్లు ఆమె పాదంపై బడిన చినుకులు మంచు ముత్యాల్లా జలజలా రాలిపోతున్నాయ్.

ఒకవైపు చల్లని గాలి, దానికి తోడు వర్షం, వర్షపు చినుకులు తన పాదాన్ని ముద్దాడుతుంటే...

అమృతం కురిసిన రాత్రి.

అందరూ నిద్రపోతున్నారు.

నేను మాత్రం

తలుపు తెరిచి యిల్లు విడిచి

ఎక్కడికో దూరంగా

కొండదాటి కోనదాటి

వెన్నెల మైదానంలోకి

వెళ్ళి నిలుచున్నాను.

తిలక్ గుర్తుకొచ్చి నవ్వుకుందామె.

వర్షానికి పులకించటం, వెన్నెల రాత్రుళ్ళు కీట్స్ పొయిట్రీని చదవడం, సాయంత్రపు నీరెండలో సన్నజాజులు ఏరుకోవడం...

ఏమిటి జీవితాన్ని ఇంతగా ఎంజాయ్ చేయగలుగుతోంది...?

ఆమెకు సమాధానం వెంటనే స్ఫురించలేదు.

ఈ ఆనందాలంతటిని ఎవడో అజ్ఞాత వ్యక్తి హరిస్తాడు.

పెళ్ళనే పేరుతో జీవితాన్ని శాసిస్తాడు.

తన విషయంలోనూ అలా జరగొచ్చా... తనలో తాను ప్రశ్నించుకొంది. అలా జరిగితే తనూ అందరిలాంటి ఆడదే అవుతుంది. మనసు కావ్యంగా మారితే...? ఆ కావ్యానికి తాను నాయిక కావాలి... తనని స్పందింపజేసే హృదయం కావాలి.

ఎక్కడ...?

ఎక్కడ...?

ఆకాశాన్ని మేఘం నల్లని కంబళిలా కప్పుకుంది.

ఆనందం మనసులో మయూర బవ్వంలా విప్పుకుంది.

ఆలోచనలెందుకు జవ్వనీ! విలోకించు వర్ష స్పందని

సందేహం వదలి నా సందిటిని నిలిచి కళ్ళెత్తి చూడు.

వర్షం రహస్యంగా తనతో గుస, గుసలు చెబుతున్నట్లనిపించి సిగ్గుతో తలవంచుకొంది.

ఆమెకు తెలియదు– ఊహకందని సంఘటన జరగబోతున్నాయని, ఆమెని వెతుక్కుంటూ ఓ వ్యక్తి వస్తున్నాడని.

*   *   *   *   *

స్థలం : బొంబాయి.

సమయం : రాత్రి రెండు గంటలు.

ఆ సమయంలో వీధులన్నీ నిర్మానుష్యంగా వున్నాయి. నగరంలో జుహు బీచ్ దగ్గరలో వున్న ఫైవ్‌స్టార్ హోటలది.

ఆ హోటల్‌లోని ఓ రూమ్‌లో మాత్రం ఇంకా లైట్లు వెలిగే వున్నాయి.

రూమ్‌లో వున్న అలెక్స్‌కి అసహనంగా వుంది. కళ్ళముందు అప్పగించిన అస్సైన్‌మెంట్ మెదులుతోంది. బలరాజ్ పదే పదే గుర్తుకు వచ్చి తనని పట్టుకోమని సవాల్ విసురుతున్నట్లు, పరిహాసిస్తున్నట్లనిపించింది. ఇప్పటికి తనకి త్రివేది పని అప్పచెప్పి నాలుగు రోజులు కావస్తుంది. తనకింకా రెండు రోజులు మాత్రమే గడువుంది. ఈ నాలుగు రోజులు చాలా హేపీగా గడిపేశాడు.

ఈ నాలుగు రోజులు కళ్ళు చెదిరే కాల్‌గర్ల్ నీతా అందం తన నెక్కడికి కదల నివ్వలేదు. ఆమె తనతో... ఇంకా రెండు రోజులు గడపబోతోంది.

ఈ రెండు రోజులు ఆమెకు దూరంగా వుండగలిగితే చాలు.

నీతా గుర్తుకు వచ్చి తల ప్రక్కకి తిప్పి చూశాడు. ఆమె నిద్రపోతుంది. నిద్రలో కూడా ఎర్రటి ఆమె పెదవులు అందంగా మెరుస్తున్నాయ్ నిద్రలో కూడా ఆమె ఒక చేతితో అలెక్స్ నడుముని చుట్టేసింది. ఇంతలో శబ్దం చేస్తు ఫోన్ మ్రోగింది.

ఎందుకో ఆ క్షణంలో ఫోన్ మ్రోగడం అపశృతిలా అనిపించింది- అలెక్స్‌కి.

ఈ టైమ్‌లో తనిక్కడుంటాడని ఎవరికి తెలుసు అని అనుకొని ఫోనెత్తాడు అలెక్స్.

అవతల నుంచి త్రివేది పర్సనల్ సెక్రటరీ కంఠం వినిపించడంతో ఒకసారి ఎలర్ట్ అయ్యాడు.

"హలో... ఐయామ్ మిస్ పర్వీన్ స్పికింగ్.

బాస్ వాంట్స్ టు టాక్ టు యు పర్సనల్లీ. ప్లీజ్ కమ్ ఓవర్ హియర్ ఇమిడియట్లీ." పర్వీన్ కంఠం తీయగా పలికింది అవతల నుంచి.

అలెక్స్‌కి ఇంత రాత్రిలో తనని త్రివేది ఎందుకు రమ్మంటున్నాడో అర్థం అయింది. ఒక్క క్షణం ఆగి సమాధానం చెప్పాడు.

"ఓ. కె. ఐ విల్ బి దేర్ విత్ ఇన్ టెన్ మినిట్స్."

అవతలి నుంచి ఫోన్ పెట్టేసిన శబ్దం వినిపించింది.

అలెక్స్ త్రివేదితో మాట్లాడవలసిన విషయం గురించి రెండు నిమిషాలు ఆలోచించి హడావిడిగా తయారయి బయలుదేరాడు త్రివేదిని కలుసుకోవటానికి, అతను వెళుతున్నట్టు నిద్రపోతున్న నీతాకి కూడా చెప్పకుండానే.

సరిగ్గా పది నిముషాల తరువాత అతను త్రివేది ముందున్నాడు.

అది ఒక పెద్ద రూమ్. అవతలి వాళ్ళ ఆలోచనలు చెదరగొడుతున్నట్లు అడ్డంగా నిలువుగా అమర్చిన టైల్స్ వున్నాయి. ఆ రూమ్‌లో త్రివేది రివాల్వింగ్ చైర్‌లో కళ్లు మూసుకొని నెమ్మదిగా వినిపిస్తున్న అనూప్ జలోటా గజల్స్ వింటున్నాడు. ఆ క్షణంలో అతన్ని చూస్తే అతను ఎంతో టెన్షన్ అనుభవిస్తున్నాడని ఎవరూ అనుకోరు.

వచ్చినట్లు తెలియటం కోసం చిన్నగా దగ్గాడు అలెక్స్ త్రివేది ధ్యాన ముద్రలో మార్పులేదు.

"సార్... పిలిచారట...." అన్నాడు తటపటాయిస్తూ.

త్రివేది వెనక్కి తిరిగి కళ్ళు తెరిచాడు... అతని చూపుల్లో ఏ భావము కనిపించలేదు... చూపుల్లోనే కాదు మొహంలో కూడా... అదీ అతని ప్రత్యేకత. అతని పెద్ద కొడుకుని రామ్‌నారాయణ మనుషులు దారుణంగా హత్య చేసారని తెలిసినప్పుడు కూడా అతని మొహంలో ఎటువంటి భావాలు లేదు. ఆఖరికి తన కుడి భుజంగా చెప్పబడే బలరాజ్ మాయమయ్యాడని తెలిసినప్పుడు కూడా అంతే.

"యస్... ఇంత రాత్రివేళలో ఎందుకు పిలిపించాననేది నీకర్ధమై వుంటుంది. నీకు ఎస్సైన్‌మెంట్ అప్పచెప్పి సరిగ్గా నాలుగు రోజులు కావస్తుంది. అంటే తొంభైఆరు గంటలు. కాని నువ్వింకా ఇక్కడే వున్నావ్...? నీకు తెలుసా నేను రాత్రి పన్నెండు దాటాక మెలుకువగా వుండనని...!

దిసీజ్ ద ఫస్ట్ టైమ్... నేనెంతగా బలరాజ్ గురించి వర్రీ అవుతుంది నీకు తెలుసనుకుంటాను." త్రివేది కంఠం ఖంగుమని ప్రతి ధ్వనించింది ఆ హాల్‌లో.

వెంటనే సమాధానం చెప్పడానికి భయపడ్డాడు అలెక్స్.

ఒక నిముషం తరువాత నోరు విప్పాడు.

"సారి... సర్...!"

బలరాజ్ ఎక్కడున్నాడన్నది సరిగ్గా ట్రేస్ చెయ్యలేకపోతున్నాను. అతని గురించిన వివరాలు తెలుసుకోవడం చాలా కష్టంగా వుంది. అయినా నాకో

ఇన్ఫర్మేషన్ తెలిసింది... అతనికో కొడుకు వున్నాడని, అతన్నెక్కడో చదివి స్తున్నాడని...

మీకు తెలిసిన వివరాలేమయినా ఇస్తే నా పని మరింత సులభమవుతుంది.

"అతనిక్కడున్నంతకాలం ఎక్కువగా ఎవర్ని కలిసేవాడు. అతని కున్న ఆడ పరిచయాలు లాంటివి."

"నో...." అని గట్టిగా అరిచాడు త్రివేది. సింహం ఘర్జిస్తున్నట్లుగా ఉంది అతని కంఠం.

"అతను అందరిలాంటి వ్యక్తి మాత్రం కాదు. అసలు అతనికి ఆడ ధ్యాసే లేదు. ఇక అతనికి కొడుకులుగాని కూతుళ్ళుగాని లేరనేది పచ్చి నిజం. నీకో సంగతి తెలుసా...?

"అతను ఇంపోటెంట్...." రెండు మెరుపులు మధ్య ఒరిపిడిలా త్రివేది నోటి నుంచి వచ్చాయి మాటలు.

"కాని... నాకెందుకో అతను ఇండియాలోనే వున్నాడనిపిస్తోంది సార్! కనీసం పలానా చోట వుండవచ్చున్న అనుమానం వున్న చోటు ప్రయత్నిస్తే మంచిదనిపిస్తోంది." చెప్పాడు వినయంగా.

"ఈ ప్రయత్నంలో ఇంకా కొంతమంది వున్నారు.

అతను తొందరపడి ఏ పోలీస్ ఇన్ఫార్మర్‌గానో మారేలోపు మనం పట్టు కోవాలి. లేదంటే అతన్ని ఈ రెండు రోజుల్లో శవంగా మార్చాలి... అయిన అది అంత సులభం కాదు." ఇంతలో కాలింగ్ బెల్ మ్రోగింది.

ఒక అమ్మాయి నిశ్శబ్దంగా నడుచుకుంటు వచ్చి వినయంగా త్రివేదికి ఏదో చెప్పి తన వెంట తెచ్చిన వస్తువుని అక్కడే వున్న టేబుల్ పై వుంచి వెళ్ళి పోయింది.

"నువ్వు... రేపు హైదరాబాద్ వెళుతున్నావ్...! నీ దగ్గర నుంచి ఇన్ఫర్మేషన్ ఎప్పటికప్పుడు నాకు అందుతూ వుండాలి. విష్‌యూ ఆల్‌ద బెస్ట్...." ఇక నువ్వు వెళ్ళవచ్చు అన్నట్లుగా చూశాడు త్రివేది.

వెళ్ళడానికి నాలుగడుగులు వేసిన అలెక్స్‌కి త్రివేది పిలుపు వినిపించడంతో వెనక్కు తిరిగాడు.

"కెన్ యూ షూట్‌మి? నన్ను చంపగలవా"

ప్రశ్నించాడు త్రివేది.

అలెక్స్ ఒక్కసారిగా అదిరిపడ్డాడు త్రివేది అంటున్నది ఏమిటో అర్థం కాలేదు...

"అలెక్స్ షూట్‌మి. నీ రివాల్వర్‌తో నన్ను చంపు లేదంటే నిన్ను నేను షూట్ చెయ్యవలసి వస్తుంది."

త్రివేది ఖంగుమన్న కంఠంతో ప్రశ్నించాడు.

అలెక్స్ అదిరిపడుతూ త్రివేదిని చూశాడు. అతని కళ్ళల్లో వున్న సిరియస్‌ని గమనించిన అలెక్స్ వణుకుతున్న చేతులతో రివాల్వర్ కోసం తడుముకున్నాడు. అతని రివాల్వర్‌కనిపించక పోవడంతో కంగారు ఎక్కువైయింది. ఇది గమనించిన త్రివేది...

"ఒక విషయం గుర్తుంచుకొంటే మంచిది. నువ్వు ఎంచుకున్న ప్రొఫెషన్‌కి అమ్మాయిలతో ఎంజాయ్ చెయ్యడానికి పడదు ఈ విషయంలో కేర్‌ఫుల్‌గా వుండగలిగితే మంచిది నువ్వు ఇక్కడికొస్తూ హడావిడిలో నీ రివాల్వర్ మరిచి పోయావు. ఆ మరుపు కూడా పనికి రాదు. నువ్వో ప్రొఫెషనల్ కిల్లర్ అనేది గుర్తుంచుకొంటే మంచిది వెళ్ళేటప్పుడు టేబుల్‌మీద వున్న నా రివాల్వర్ తీసుకు వెళ్లు."

అలెక్స్‌కి అర్థమయింది, త్రివేది తన నెంతగా గమనిస్తున్నాడన్నది. నీతాతో తను గడిపిన విషయం అప్పుడే త్రివేదికి చేరిందన్నమాట తలచుకుంటే కాళ్ళల్లో సన్నని వణుకు ప్రారంభమైంది. అదిరే గుండెల్ని అదుపులో పెట్టుకుని టేబుల్ దగ్గరికి వెళ్ళి టేబుల్ పైన వున్న ఒక వెండి పళ్ళెం మీద వున్న క్లాత్‌ని జరిపి ఆ రివాల్వర్‌ని తీసుకోబోయి షాకయ్యాడు. జీవం లేని చెయ్యి ఒకటి రక్తంతో తడిసి వుంది. చేతి మణికట్టు వరకు మాత్రమే వుంది. ఆ చేతిలో తన రివాల్వర్ రక్తంతో తడిచి వుంది. చేతికి వున్న డైమండ్ రింగ్‌ని చూసిన తరువాత అది నీతాదని అర్థమై ముచ్చెమటలు పోశాయి. ఆ ఉలికిపాటు కప్పి పుచ్చుకుంటూ మొహం ప్రక్కకి తిప్పుకొని మెల్లగా బయటికి అడుగు వేశాడు అలెక్స్.

అవినాష్ త్రివేది తన జీవితాన్ని రాళ్ళు కొట్టడంతో ప్రారంభించి గొప్ప పారిశ్రామికవేత్తగా, సంఘ సంస్కర్తగా మారాడంటే...? ఈ రోజున అపాయింటు మెంటు లేకుండా దేశ ప్రెసిడెంట్‌ని కూడా కలుసుకోగలడంటే...?

ఈ ఒక్క సన్నివేశంతో త్రివేది గొప్పతనం అర్ధమయింది అలెక్స్‌కి.

రూమ్‌కి ఎలా చేరాడో అతనికే తెలియదు.

బలరాజ్ వ్యవహారంలో తను ఫెయిలైతే పరిణామాలు ఎలా వుంటా యన్నది శాంపిల్‌గా తనకి రుచి చూపించారు త్రివేది.

ఈ సంఘటనతో అలెక్స్ జీవితంలో తొలిసారిగా భయం ప్రవేశించింది. రూమ్‌లో ఎక్కడ వస్తువులక్కడ నీట్‌గా వున్నాయి ఒక్క నీతా తప్ప. నీతాని త్రివేది చంపించటం ఏదోలా అనిపించింది అలెక్స్‌కి.

రిస్ట్ వాచ్ రేడియం డయల్ సమయం 4-30 చూపిస్తోంది. మరొక అరగంటలో తను ఫ్లైట్‌లో వుండాలనుకుంటూ బ్రీఫ్‌కేస్ అందుకున్నాడు. అతను ఫ్లైట్ ఎక్కుతుండగా ఎందుకో ఎడమ కన్ను అదిరింది, అపాయాన్ని సూచిస్తు న్నట్లుగా.

* * * * *

"ఏమిటి అన్వీ- వర్షంలో తడుస్తూ ఆలోచిస్తున్నావ్...? ఆ ఆలోచన లేవో మాతో పంచుకోవచ్చుగా...?" అన్న మిత్ర బృందం మాటలకు ఆలోచన్లకి బ్రేక్‌చేసి ఇహలోకంలోకి వచ్చింది అన్విత.

అన్విత మరో అయిదుగురు అమ్మాయిలు కలిస్తే! 'మిస్ -29' కంటే బలమైన శక్తిగా గుర్తిస్తారు హాస్టల్లోని మిగతా అమ్మాయిలు. వీళ్లు కలిసారంటే మిగతా ఎవరికైనా వీళ్ళ ఎదుట పడాలంటే భయపడతారు. పి.జి.లో ఒకే గ్రూప్ ఒకే సంవత్సరం కావడంతో ఏ పని చేసినా, ఎక్కడికి వెళ్ళినా కలిసే చేస్తారు.

వీళ్లు ఏకమైతే ఎదుటి వ్యక్తి ఎలాంటి వాడనేది ఆలోచించే అవకాశం ఇవ్వరు. "ఐన్‌స్టెయిన్" ఎదురైన తనికి బుర్ర మాత్రమే వుంది. అందులో ఉండవలసిన పదార్థం లేదని అతని చేతే ఒప్పిస్తారు...!

అవతలి వ్యక్తి బుర్ర తినడంలో మంచి సిద్ధహస్తులు.

"వర్షంలో తడవడం థ్రిల్ అనిపించి తడుస్తున్నాను" సమాధానం చెప్పింది అన్విత.

"వర్షం అంటున్నావ్ – థ్రిల్ అంటున్నావ్. ఈ రెండింటింతో సంబంధం ఏమిటో నాకైతే అర్థం కావడంలేదు" అడిగింది వాళ్ళలో చిన్నదయిన రిమి.

"భలేదానివే – వర్షం చూసి థ్రిల్‌గా ఫీలయ్యే వాళ్ళెంతమందిలేరూ! ఆ మాట కొస్తే వర్షం పడక బాధపడే రైతుల కన్నా – కొత్తగా పెళ్ళయిన వాళ్ళే ఎక్కువగా వర్రీ అవుతారు తెలుసా" సమాధానం చెప్పింది సుజాత. ఆమె కీ మధ్యనే ఒక సంబంధం ఖాయమయ్యింది.

వీలయినంత వరకు తనకి వివాహాల మీద మంచి కమాండ్ వున్నట్లు మాట్లాడుతుంది.

"అది సరే వర్షమంటే గుర్తొచ్చింది, మా బాబాయి ఒకాయన వర్షాన్ని చూస్తే చాలు చిన్న పిల్లాడిలా గంతులేస్తూ అదేదో పనిలా వర్షంలో తడుస్తూ వర్షపు చినుకుల్ని నోటితో పట్టుకోవడానికి ప్రయత్నించేవాడు. అఫ్‌కోర్స్, అందరూ అతన్ని పిచ్చివాడని అంటారనుకోండి అది వేరే సంగతి" నవ్వుతూ చెప్పింది రిమి.

"వర్షం అంటే నాకూ ఒక సంగతి గుర్తొచ్చింది చెప్పనా"

అభ్యర్థిస్తున్నట్లు మొహం పెట్టింది రేఖ.

ఆమె చెప్పాలనుకున్న విషయాన్ని ఏదో విధంగా నయినా చెబుతుంది. ఆమెని ఏ శక్తి ఆపలేదు కూడా....

సరే అనట్లు చెప్పమని కళ్ళతోనే సైగ చేసింది అన్విత.

"నాకు వర్షమంటే థ్రిల్ చిన్నప్పుడే చచ్చిపోయింది. కారణం నేను జూనియర్ ఇంటర్ చదివేరోజుల్లో శేషగిరిరావనే బోటని లెక్చరర్ వుండేవారు. ఆయనొక తుఫాన్. ఆయన క్లాస్‌కి రావడం దగ్గరనుంచి వెళ్ళేవరకు తుఫానొచ్చి వెళ్ళినట్లు వుండేది. ఆయనకి మేమందరం ఓ నిక్ నేమ్ పెట్టాం, "చిరపుంజీ" అని. ఆయన మాట్లాడితే పెద్ద వర్షం పడినట్లుండేది. అంతెందుకు ఆయన ఫోన్‌లో ఎవరితోనైనా మాట్లాడితే అవతలి వ్యక్తి ఫోన్ పెట్టేసిన తరువాత మొహం తడితుడుచుకొనేవాడు, అందువల్ల స్టూడెంట్స్‌ంతా ఆయన లెక్చరిస్తున్నప్పుడు నాలుగు బెంచీలవతల కూర్చొనేవాళ్ళం. ఆ విషయం ఆయనకి తెలుసనుకోండి. అందువల్ల మాకు సంవత్సరం పొడుగునా వర్షాకాలంలో వున్నట్ల నిపించేది. అందుకే వర్షమంటే థ్రిల్ పోయింది."

నవ్వారందరూ ఆమె చెప్పిన మాటలకి.

ఏదో చెప్పాలని ప్రయత్నించిన రిమి నోటిని ఠక్కున సుజిత మూసేసింది, వర్షం వెలిసి చలికాలంవచ్చినా ఆ టాపిక్ ఆలాగే కంటిన్యూ అవుతుందని భయపడి.

“అన్వీ...? ఇందాకేదో థ్రిల్ గెట్రా అన్నావ్ అదేదో మాకు చూపించవూ...? అడిగింది మమ్మి.

మమ్మి అంటే తల్లనుకుంటే పొరపాటే.

మమ్మీ అన్నది లత నిక్‌నేమ్. వయస్సులో ఆమె మిగతా వాళ్ళకన్నా కాస్త పెద్దదవటం వల్ల, సైజులో మరికస్త్రా పెద్దదవటం వల్ల, తను ఊరు నించి తెచ్చుకున్న వస్తువు దగ్గర నుంచి అన్ని కొసరి కొసరి అందరికి తినిపిస్తుంది. అందర్ని తల్లిలా ఆదరించటం వల్ల ఆమె కాపేరు పెట్టారు.

“అన్వితా నడిగితే ఏంచెబుతుంది. ఏ ‘అయాన్ రాండ్’ పుస్తకాలో, వర్డ్సవర్ కవిత్వమో చదవమని చెబుతుంది” సమాధానం ఇచ్చింది శ్రీదేవి.

“యస్ యూఆర్ రైట్... అదేదో నన్నే అడిగితే నేను చెబుతాగా” మధ్యలో కల్పించుకుంది సుజిత.

“సరే వినక చస్తామా... చెప్పు” చెప్పమన్నారందరూ.

“ఇలాంటివి మీరడగకపోయిన ఆచెప్పవలసిన బాధ్యత నామీదుంది. నాకు తోచినంతవరకూ జనాన్ని ఎడ్యుకేట్ చేయటమేగా నాకర్తవ్యం. కనుక ఇలాంటి విషయాలో నేను తలదూర్చక తప్పింది కాదు” అని ఆపి తిరిగి తన ప్రసంగాన్ని మొదలు పెట్టింది సుజిత.

“సపోజ్ ఒక అందమయిన అమ్మాయి, అంటే నేనే ననుకోండి. నేను ప్రపంచ సేవే మాధవసేవ అని అనుకొని ప్రపంచ సేవ కోసం మధర్ థెరిసాలా వైట్ సారి విత్ బ్లూ బోర్డర్ చీరలో రాజస్థాన్ ఎడారుల్లో ఒంటరిగా ప్రయాణిస్తున్నాను. ఈ శారీలో నేను గ్లామర్ క్వీన్‌లా వున్నానన్న సంగతి మర్చిపోవద్దు.”

ఆమె మాటలకి అడ్డం వస్తూ అగిగింది రిమి.

"నువ్వు ప్రపంచ సేవ అంటున్నావ్ మధర్ థెరిసా అంటున్నావ్ అసలు రాజస్థాన్ ఎందుకు వెళ్ళాలి అక్కడెవరున్నారని"

"నువ్విలా నా వాక్ ప్రవాహానికి అడ్డురాకు. ఒకసారి బ్రేక్‌పడితే ఆ ఫ్లో ఇకరాదు... అయినా చెప్పింది చివర వరకూ విను" కాస్త కోపంగా అని తిరిగి చెప్పటం ప్రారంభించింది సుజిత.

"నేను ఎడారిలో అలా వెళుతుంటే కొంతమంది దుండగులు నా వెంట పడ్డారు.

నేనెంత చెప్పినా వాళ్ళు వినలేదు. నేను ప్రపంచ సేవకోసం వెడుతున్నానని అంతగా కావలిస్తే నా ఆశయంతీరిన తరువాత ఈ దేహం ఏమయినా పర్వాలేదని, కానివాళ్లు వింటేగా...

నేను హెల్ప్ హెల్పని అరుస్తు పరిగెడుతున్నాను. అసలెవరయినా అక్కడుంటేగా నన్ను రక్షించటానికి, వాళ్ళకి నేను దొరికిపోయాను.

ప్రపంచ శాంతి కోసం రాజస్థాన్ వెళ్ళిన ఓ స్త్రీ మానభంగం అని మరుసటి రోజు పేపర్లో పడేదే కాని ఓ చిత్రం జరిగింది. ఎలా వచ్చాడో ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదు గాని సిల్విస్టర్ స్టాలిన్ వచ్చి దుండుగు లందరిని చితక బాదేశాడు. తరువాత కొన్నాళ్ళకు ఊటిలో కలసి తన మనసులో మాట చెప్పాడు. సుజీ నువ్విన్నాళ్లు నాకు కనిపించక వెతికి వెశారి విరక్తి చెందాను. నీకోసం ఒక ప్రాణి బ్రతుకుతుందని తెలిసి కూడా దూరంగా ఎడారిలో నీ ఆశయం కోసం వెళుతున్నావ్ నీకు ఇష్టమైతే మనం ఒకటవ్వచ్చు. నేనీ మాటలకి చాలా సేపు ఆలోచించి లేదు స్టాలిన్, ప్రేమ త్యాగాన్ని కోరుతుంది. నేను ఏనాడో బందరు చిట్లపల్లిలో వున్న మా బావకు మాటిచ్చాను, తననే చేసుకుంటానని అని చెప్పాననుకో అది థ్రిల్ అంటే.

లేదంటే దీనినే అనుభూతి అన్నా అభ్యంతరం లేదనుకోండి"

తను వాక్ప్రవాహన్ని ఆపి ఊపిరిపీల్చుకొంది సుజిత.

"నువ్వు చెప్పింది బానేవుంది కాని అది ఫాంటసీ అవుతుంది.

ఒకరికి ఓ విషయం థ్రిల్ అనిపించింది. మరొకరికి అనిపించక పోవచ్చు. అయినా అది మాటల్లో చెప్పినా బాధపడడు" చెప్పింది అన్విత.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Chinuku**

* * *